**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 30.03.2024** **సమయం: 12.30 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారత అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న-2024 అవార్డులను ఈ రోజు ప్రదానం చేశారు.
2. లోక్ సభకు మొదటి దశ ఎన్నికలు జరిగే స్థానాలతో పాటు సిక్కిం, అరుణాచలప్రదేశ్ శాసనసభ స్థానాలకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈరోజుతో ముగియనుంది.
3. అరేబియా సముద్రంలో సోమాలియా సముద్ర దొంగల నుంచి 23 మంది పాకిస్తాన్ జాతీయులను భారత నావికా దళం రక్షించింది.
4. ఐపిల్ క్రికెట్ లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్ పంజాబ్ కింగ్స్ మధ్య ఈ రోజు సాయంత్రం మ్యాచ్ జరుగుతుంది.

.........................................................

## NAME WITHDRAWAL FIRST PHASE

లోక్ సభకు మొదటి దశ ఎన్నికలు జరిగే స్థానాలతో పాటు సిక్కిం, అరుణాచలప్రదేశ్ శాసనసభ స్థానాలకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈరోజుతో ముగియనుంది. నామినేషన్ల దాఖలకు బుధవారం గడువు ముగియగా పరిశీలన గురువారం జరిగింది. బీహార్ లోని గయ, ఔరంగాబాద్, నవాదా, జామీహి పార్లమెంటు ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ మొదటి దశలో గురువారం ముగిసింది. వీటి పరిశీలన ఈ రోజు జరుగుతోంది. ఈ స్థానాలకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఏప్రిల్ 2 తో ముగుస్తుంది. మొదటి దశలో 17 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాలతో కలిపి మొత్తం 102 లోక్ సభ స్థానాలకు ఏప్రిల్ 19న పోలింగ్ జరుగుతుంది. అలాగే సిక్కింలోని 32, అరుణాచలప్రదేశ్ లోని 60 శాసనసభ స్థానాలకు ఒకే

దశలో అదే రోజు పోలింగ్ జరుగుతుంది. తమిళనాడు, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి లలో మొదటి దశలో పోలింగ్ జరుగుతుంది. కాగా హోలి, బీహార్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీహార్ లో జరిగే స్థానాలకు నామినేషన్ల గడువుకు ఎన్నికల సంఘం పొడిగించింది.

NSD

**ASSAM CM**

లోక్ సభ ఎన్నికల అనంతరం అస్సాం లో ఉమ్మడి పౌరస్మృతి యుసిసి అమలుపరుస్తామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వాస్ శర్మ ప్రకటించారు. గౌహతిలో నిన్న పాత్రికేయులుతో సీనియర్ బిజెపి నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో బహు భార్యత్వాన్ని ఆపేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో జరగనున్న లోక్ సభ ఎన్నికలలో యన్ డి ఎ సరైన పనితీరు కనపరుస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

NSD

**REV. SOMALI PIRATES RESCUE**

అరేబియా సముద్రంలో భారత నావికా దళం 12 గంటల పాటు చేపట్టిన సుదీర్ఘ ఆపరేషన్ అనంతరం సోమాలియా సముద్ర దొంగల నుంచి 23 మంది పాకిస్తాన్ జాతీయులను రక్షించింది. సోమాలియా పైరేట్స్ తో భారత నావీ జరిపిన వ్యూహాత్మక చర్చల అనంతరం ఎటువంటి రక్తపాతం జరగకుండా వారిని లొంగిపోయేలా చేసింది. అరేబియా సముద్ర ప్రాంతంలో ఇటువంటి లొంగుబాట్లు జరగటం భారత నావికా దళం విజయంగా చెప్పవచ్చు. మార్చి 28న ఇరాన్ కు చెందిన అల్ కంబర్ 786 నౌకలో పైరేట్లు ఉన్నారని సమాచారం అందుకున్న భారత నావికాదళానికి చెందిన INS సుమేధా, INS త్రిశూల్ తో కూడిన భారత నౌకాదళ అధికారులు అరేబియా సముద్రంలో పైరేట్లు హైజాక్ చేసిన నౌకను చుట్టుముట్టి, పైరేట్లను లొంగదీసుకున్నారు.

NSD

## JK-HIGHWAY CLOSURE

జమ్మూ కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోని రాంబన్ సెక్టార్ లో వరదలు, కొండ చరియలు విరిగి పడుతుండడంతో జమ్మూ- శ్రీనగర్ జాతీయ రహదారిపై రాకపోకలను ఈ ఉదయం నుండి మూసివేసారు. జాతీయ రహదారి-44 లో రాంబన్ సెక్టార్ లోని డజను కంటే ఎక్కువ ప్రాంతాల్లో కొండచరియలు పడడంతో పాటు, వరదల కారణంగా మూసివేసినట్లు జాతీయ రహదారి SSP రోహిత్ భస్కోత్రా చెప్పారు. రహదారి మూసివేయడంతో వందల వాహనాలు నష్రీ-బనీహల్ మధ్య ఆగిపోయినట్లు ఆయన తెలిపారు.

NSD

## KERALA-VIAKOM SATYAGRAHA

కేరళ చరిత్రలో అంటరానితనానికి వ్యతిరేకంగా జరిగిన అతిపెద్ద చారిత్రాత్మక పోరాటం వైకామ్ సత్యగ్రహం జరిగి నేటికి 100 సంవత్సరాలు అయింది. కుల వ్యవస్థతో పాటు, సామాజిక కట్టుబాట్లను కూడా ఈ సత్యగ్రహం ద్వారా ప్రశ్నించారు. అహింసాయుతంగా 603 రోజుల పాటు వైకామ్ సత్యగ్రహం జరిగింది. కేరళలోని వైకామ్ మహాదేవ ఆలయం దగ్గరలోని ప్రజా రహదారి పై వెనుకబడిన వర్గాలకు రాకపోకలు సాగించే హక్కు కోసం పోరాటం జరిగింది. 1924 మార్చ్ 30 న ప్రారంభమైన ఈ పోరాటం 1925 నవంబర్ 23 వరకు కొనసాగింది. అప్పటి ప్రముఖ నాయకులైన శ్రీ నారాయణ గురు, మణత్తు పద్మనాభన్, ఈవి రామస్వామి నాయగర్, టి.కె. మాధవన్, కె.కెలప్పన్, కె.పి.కేశవ్ మీనన్ లాంటి వారు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. ట్రావేణ్ కోర్ రాష్ట్ర రాణి సేతు లక్ష్మీబాయి తో మహాత్మాగాంధీ జరిపిన చర్చల అనంతరం మహాదేవ్ ఆలయం ఉత్తర, దక్షిణ, పశ్చిమ దారులను అన్ని కులాల కోసం తెరవడమే కాక ఉద్యమ సమయంలో అరెస్టయిన వారిని విడుదల చేశారు. కాని ఆమె తూర్పు దారిని తెరిచేందుకు నిరాకరించారు. అనంతరం 1936 లో తూర్పు దారిని అన్ని వర్గాలకు వాడుకునే విధంగా దేవాలయ, ధర్మాదికారులు ప్రకటించారు.

NSD

## PM-SHYAMJI

స్వాతంత్ర్య సమరయోధుడు శ్యామ్ జీ కృష్ణ వర్మ పుణ్యతిథి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ఈ రోజు నివాళులు అర్పించారు. స్వరాజ్యం కోసం ఆయన ప్రదర్శించిన నిబద్ధత చిరస్మరణీయమని ప్రధాని సామాజిక మాధ్యమం వేదికగా పేర్కొన్నారు. 1857 లో గుజరాత్ లో జన్మించిన కృష్ణ వర్మ హోంలూర్ ఉద్యమంలో పాల్గొన్నారు.

NSD

## IPL CRICKET

ఐపిల్ క్రికెట్ లో భాగంగా లక్నో లోని అటల్ బీహరి వాజ్ పేయి ఏక్నా స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్ పంజాబ్ కింగ్స్ మధ్య ఈ రోజు సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు ఆట ప్రారంభమవుతుంది. నిన్న బెంగుళూరు యం.చిన్నస్వామి స్టేడియంలో జరిగిన పోటీలో కొలకట నైట్ రైడర్స్ జట్టు  రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును 7 వికెట్ల తేడాతో ఓడించింది. నిర్ణీత 20 ఓవర్లలో మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు జట్టు 6 వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసింది. బెంగళూరు జట్టు తరపున విరాట్ కోహ్లీ 52 బంతుల్లో 83 పరుగులు చేశారు. ప్రతిగా కొలకట జట్టు 16.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి విజయ లక్ష్యాన్ని చేరుకుంది. వెంకటేష్ అయ్యర్ 30 బంతుల్లో 50 పరుగులు చేశారు. ఈ సీజన్ లో కొలకటా నైట్ రైడర్స్ ఆడిన 2 మ్యాచుల్లో విజయం సాధించారు. బెంగళూరు జట్టు ఆడిన 3 మ్యాచుల్లో ఒక్క మ్యాచ్ మాత్రమే గెలిచింది.

NSD

## REV. PRESIDENT - BHARAT RATNA

రాష్ట్రపతి భవన్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారత అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న-2024 అవార్డులను ఈ రోజు  ప్రదానం చేశారు. మాజీ ప్రధానమంత్రి, ఆర్థిక సరళీకరణ పితామహుడు పివి.నరసింహరావు కు, మరొక మాజీ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ కు , బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ కు, ప్రఖ్యాత శాస్త్రవేత్త యమ్.యస్. స్వామినాథన్ కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మరణానంతరం భారతరత్న

పురస్కారాలు ప్రదానం చేశారు. మాజీ ఉపప్రధానమంత్రి, బిజెపి దిగ్గజ నేత ఎల్.కె. అద్వాణీకి కూడా భారత అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను రేపు అద్వాణీ నివాసానికి వెళ్ళి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేస్తారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ యస్.జైశంకర్, బీహర్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తో పాటు పలువురు హాజరయ్యారు.

NSD

**INCOME TAX - CONGRESS**

18 వందల 23 కోట్ల రూపాయలు ఆదాయపు పన్ను చెల్లించాలని కాంగ్రెస్ పార్టీకి ఐటి శాఖ నోటీసులు పంపింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతా నుంచి ఆదాయపు పన్ను శాఖ ఇప్పటికే 135 కోట్ల రూపాయలు విత్ డ్రా చేసుకుందని ఈ డబ్బు ప్రజల నుంచి స్వచ్ఛందంగా అందిన నిధి అని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీని వేధించేందుకు ఐటి శాఖను ఆయుధంగా వాడుతున్నారని సామాజిక మాధ్యమంలో మల్లిఖార్జున ఖర్గే ఆరోపించారు.కాగా ఆదాయపు పన్ను శాఖపై ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ నేతలు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారని బిజెపి ఆరోపించింది. నిన్న కొత్త ఢిల్లీలో విలేఖరులతో పార్టీ ప్రతినిధి సయ్యద్ జాఫర్ ఇస్లాం మాట్లాడుతూ... ఆదాయపు పన్ను చెల్లింపుల ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ సక్రమంగా పాటించలేదని, అప్పీలును చేసుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. ఆదాయపు పన్ను శాఖ చర్యలను ఆదాయపు పన్ను శాఖ కమీషనర్ నుంచి ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్, ఢిల్లీ హైకోర్టు వరకు అందరూ సమర్థించారని కూడా జాఫర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నిబంధనలను ఉల్లంఘించిందని బిజెపి ప్రతినిధి అన్నారు.

NSD

**FUR REV EVE JAISHANKAR UKRAINE FM**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్, ఉక్రేనియన్ విదేశాంగ మంత్రి దిమిత్రో కులేబా నిన్న కొత్త ఢిల్లీలో జరిగిన సమావేశంలో రష్యా-ఉక్రెయిన్ వివాదం, దాని విస్తృత పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి పరస్పర ఆసక్తి గల ప్రపంచ, ప్రాంతీయ సమస్యలపై మాట్లడారని సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. ద్వైపాక్షిక సహకారంతో పాటు పరస్పర సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి భారతదేశం కట్టుబడి వుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి భారత పర్యటన ద్వారా ఆ దేశంలోని పరిస్థితిని అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పించారని డాక్టర్ జైశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దిమిత్రో కులేబా రెండవ రోజు పర్యటన కొనసాగుతుంది.

NSD

**VP - JUDICIAL SYSTEM**

అతి పెద్ద న్యాయవ్యవస్థ తో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లుతోందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు. ఈ న్యాయవ్యవస్థ ఎవరి విషయంలోనూ, ఏ వర్గ విషయంలోనూ రాజీ పడదని అన్నారు. కొత్త ఢిల్లీలో నిన్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 70వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు. చట్టం ముందు అందరూ సమానమేనని అన్నారు.

NSD

**SB FSP-I 30.03.2024**

**REV. PRESIDENT - BHARAT RATNA**

President Droupadi Murmu today conferred upon the Bharat Ratna Awards 2024 at Rashtrapati Bhavan in New Delhi. Former Prime Ministers Chaudhary Charan Singh and PV Narasimha Rao, former Chief Minister of Bihar Karpoori Thakur, and eminent scientist M.S. Swaminathan were awarded the Bharat Ratna posthumously. The President will present the

top civilian award of the country to former Deputy Prime Minister and veteran BJP leader L K Advani tomorrow in New Delhi.

During the investiture ceremony, relatives of awardees have received the awards. Vice President Jagdeep Dhankhar, Prime Minister Narendra Modi, Union Home Minister Amit Shah, Congress President Mallikarjun Kharge, External Affairs Minister Dr. S. Jaishankar, Bihar Chief Minister Nitish Kumar and other dignitaries were present at the investiture ceremony.

Bharat Ratna is the highest civilian award of the country. It is awarded for exceptional service, performance of the highest order in any field of human endeavor.

**<><>BHUPENDRA/1155 HRS**

**SB FSP-I 30.03.2024**

**NAME WITHDRAWAL FIRST PHASE**

Today is the last day for the withdrawal of nominations for the first phase of Lok Sabha Elections and Assembly polls in Sikkim and Arunachal Pradesh.

The nominations were closed on Wednesday and the Scrutiny of papers was done on Thursday. In Bihar, the filing of papers for the four parliamentary seats of Gaya, Aurangabad, Nawada and Jamui in the first phase of Parliamentary Elections ended on Thursday. Scrutiny of nominations in the State will be held today. The last date of withdrawal of candidature in the State is the 2nd of April.

In the first phase, 102 Lok Sabha seats in 17 States including Bihar and four Union Territories will go to polls on the 19th of April. Simultaneously, single-phase polling for 32 Assembly constituencies of Sikkim and 60 Assembly constituencies in Arunachal Pradesh will also be held. Among 17 States and four Union Territories going to polls in the first phase of Lok Sabha polls, single-phase elections are being held in Tamil Nadu, Arunachal Pradesh, Meghalaya, Mizoram, Nagaland, Sikkim, Lakshadweep, Andaman and Nicobar Islands and Puducherry. The Election Commission of India extended the last date of nomination in Bihar due to the festival of Holi and Bihar Foundation Day.

**<><><> CB/ SWATI/ TRIPTI/ 0824 HRS**

**SB : SAPNA FSP-I 30.03.2024**

**ASSAM CM**

Assam Chief Minister Himanta Biswa Sarma announced that his government would implement UCC after the Lok Sabha polls. Talking to newspersons in Guwahati yesterday, the senior BJP leader also said that necessary measures are also being taken to stop polygamy in the State. The Chief Minister said that the NDA would show good performance in the Lok Sabha polls in the State.

<><><>**MANAS/GUWAHATI/1046 HRS**

**SB : SAPNA FSP-I 30.03.2024**

**REV. SOMALI PIRATES RESCUE**

Indian Navy rescued 23 Pakistani nationals from Somali pirates during a 12-hour-long operation in the Arabian Sea.

Utilising their tactical expertise and strategic coordination, Indian naval forces initiated negotiations with the pirates, compelling them to surrender without bloodshed. The surrender marked a decisive victory for the Indian Navy in combating piracy and ensuring the safety of maritime activities in the region.

Earlier, based on the inputs on a potential piracy incident onboard Iranian Fishing Vessel 'Al Kambar 786' on the 28th of March, two Indian Naval ships, INS Sumedha and INS Trishul deployed in Arabian Sea for maritime security operations were diverted to intercept the hijacked fishing vessel. The Fishing Vessel at the time of incident was approximately 90 Nm South West of Socotra.

**Indian Naval specialist teams are presently undertaking thorough sanitisation and seaworthiness checks of the Fishing Vessel to escort her to a safe area for resuming normal fishing activities.**

<><><>**C PRARTHANA/MUMBAI/1054 HRS**

**SB : SAPNA FSP-I 30.03.2024**

**JK-HIGHWAY CLOSURE**

In the Union Territory of Jammu and Kashmir, traffic on the Jammu-Srinagar National Highway was suspended early this morning due to heavy rainfall causing landslides and shooting stones in the Ramban sector.

SSP National Highway Rohit Baskotra said the Highway NH-44 was

closed following landslides, mudslides and shooting stones, triggered by heavy rainfall at over a dozen places between Nashri and Banihal including Dalwas, Mehad-Cafetia and Hingni in Ramban sector. Due to the closure of the Highway, hundreds of vehicles are stranded between Nashri and Banihal.
The SSP Traffic National Highway has advised commuters to avoid journeys on the Highway till the restoration works are completed.

**<><>SUNIL KOUL/SRINAGAR/MAIL/0837 HRS**

**SB FSP-II 30.03.2024**

**IPL CRICKET**

In IPL Cricket, Lucknow Super Giants will take on Punjab Kings at Atal Bihari Vajpayee Ekana Stadium in Lucknow. The match will begin at 7.30 PM.

Yesterday, Kolkata Knight Riders defeated Royal Challengers Bengaluru by seven wickets at M. Chinnaswamy Stadium in Bengaluru.

Put into bat first, Bengaluru posted 182 runs for six in the stipulated 20 overs. Virat Kohli's 83 runs off 59 balls was the highlight of the Bengaluru innings. Kolkata overhauled the target for the loss of three wickets in just 16.5 overs riding on Venkatesh Iyer's 50 off 30.

Kolkata Knight Riders have remained victorious in two matches they have played so far this season. While, Royal Challengers Bengaluru have won only single match out of three games they have played. <><><>

**<><><> SWATI/TRIPTI/CB/ 1125 HRS**

**SB : SAPNA FSP-I 30.03.2024**

**KERALA-VIAKOM SATYAGRAHA**

Today marks the 100th year of the historic Viakom Satyagraha that marks a milestone in the fight against untouchability in Kerala's history. It not only challenged caste oppression but also the social norms. Vaikom Satyagraha, the non-violent agitation that lasted for 603 days was held for the right of backward communities to travel through the public road near the Vaikom Mahadeva Temple at Kottayam district in Kerala.

The satyagraha started on the 30th of March 1924 and ended on the 23rd of November 1925. The agitation was supported by prominent leaders like Sree Narayana Guru, Mannathu Padmanabhan, E. V. Ramasamy Naicker, T. K. Madhavan, K. Kelappan K. P. Kesava Menon, etc. After the intervention of Mahatma Gandhi, a compromise was reached with Regent Sethu Lakshmi Bayi of the princely State of Travancore who released all

those arrested during the agitation and opened the north, south and west public roads leading to Vaikom Mahadeva Temple to all castes. But the Regent refused to open the eastern road. In 1936, after the Temple Entry Proclamation, access to the eastern road and entry into the temple was allowed to the backward castes.

**<><><>MAYUSHA/THIRUVANTHAPURAM/1131 HRS**

**SB FSP-I 30.03.2024**

**PM-SHYAMJI**

Prime Minister Narendra Modi paid homage to revolutionary freedom fighter Shyamji Krishna Varma on his Punya Tithi today. In a social media post, the Prime Minister said a stalwart of the Indian Independence movement, his indomitable spirit and commitment to the cause of freedom will never be forgotten. Mr. Modi added that Shyamji's establishment of the India House served as a cradle for the freedom struggle overseas. Lauding his contributions for the freedom of the country, the Prime Minister said also pledged to uphold the ideals he fought for.

Born in 1857 in Gujarat, Varma founded the Indian Home Rule Society, the India House and The Indian Sociologist in London to promote the cause of Indian nationalism and freedom.

As the Gujarat chief minister, Modi had in 2003 brought back Varma's ashes from Switzerland, where he died in 1930.

**<><>RAHISUDDIEN/1218 HRS**

**GAURAV SSP-I 29-03-2024**

**REV INCOME TAX - CONGRESS**

**Income Tax Department has served a fresh recovery notice of one thousand 823 crore rupees to Congress Party. According to official sources, the tax liabilties pertain to past several years.**

Congress President Mallikarjun Kharge alleged that the IT department is being used as a weapon to harass the principal opposition party. In a social media post, Mr Kharge said that Income Tax Department has already withdrawn 135 crore rupees from Congress party's accounts, which is a fund collected by it through crowd-sourcing.

On the other hand, BJP has said that by leveling allegations against the Income Tax Department, the Congress leaders are reflecting their frustration. Addressing a press conference in New Delhi party spokesperson Syed Zafar

Islam said that the Congress party failed to follow the correct procedures for filing taxes or making appeals. He highlighted that authorities, ranging from the Commissioner of Income Tax to The Income Tax Appellate Tribunal and even the Delhi High Court, have upheld the actions of the Income Tax Department. Mr Islam said, for any registered political party, it is mandatory under the Income Tax Act to file their income tax return every year. He said, the Congress party violated the condition and not only delayed the return but also misrepresented the income.

**<><>DIPENDRA/2019 HRS**

**SB FSP-I 30.03.2024**

**VP - JUDICIAL SYSTEM**

Vice President Jagdeep Dhankhar has asserted that India is a democratic nation with a robust judicial system which can not be compromised by any individual or any group. Describing Indian democracy as unique, Mr Dhankhar stated that India does not need lessons from anyone on the rule of law. The Vice President was addressing the 70th Founders' Day celebrations of the Indian Institute of Public Administration (IIPA) in New Delhi yesterday. He said, equality before law is a new norm in India today and the law is holding those accountable who thought themselves as beyond law. He described Indian judicial system pro-people and independent.

**<><>CB/ DIPENDRA/ 0729 HRS**

**FUR REV EVE JAISHANKAR UKRAINE FM**

External Affairs Minister Dr S Jaishankar and his Ukrainian counterpart Dmytro Kuleba discussed the ongoing Russian-Ukraine conflict and its wider ramifications in a meeting in New Delhi today. In a social media post, Dr Jaishankar said, he spoke on global and regional issues of mutual interest. He reiterated India's commitment to strengthen the overall relationship, including bilateral cooperation. In his opening statement during the meeting, Dr Jaishankar said, the Ukraine Foreign Minister's visit gives the opportunity to understand the situation in Ukraine. He said that in recent months, they have had interactions at various levels, and some bilateral mechanisms have also met, which have created a momentum in the bilateral relations. The Ukrainian Foreign Minister arrived in India yesterday on a two day visit.

**<><><> Suparna/ Anupam/ 1506 HRS**